ప్రతిపక్షం

www.prathipaksham.in

సోమవారం 27.10.2025 | Published from: Hyderabad | సంపుటి: 18 సంచిక: 216 పేజీలు:12 వెల రూ. 5/-

@prathipaksham | prathipaksham tv telugu



సౌతాఫ్రికా వన్డే సిరీస్‌కు రోహిత్, విరాట్ 12



ప్రజాప్రతినిధులు లేకపోవడంతో గ్రామాలు, పట్టణాలలో మౌలిక వసతుల కల్పన, పర్యవేక్షణ కష్టతరంగా మారింది. ఎక్కడిక్కడ పారిశుద్ధ్యం, మంచినీరు వంటి సమస్యలు పేరుకుపోతున్నాయి. కేంద్రం నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు కూడా రావడం లేదు. తెలంగాణ గ్రామీణ స్థానిక సంస్థలకు 2021 నుంచి 2026 వరకు 7,201 కోట్ల రూపాయలు మంజూరయ్యాయి. ఎన్నికలు జరగకపోవడంతో గత ఆర్థిక సంవత్సరం రావాల్సిన రూ.1514 కోట్లను కేంద్రం నిలిపివేసింది. పంచాయతీల ఎన్నికలకు హైకోర్టు విధించిన గడువు సెప్టెంబరు 30నే ముగిసింది. దీనికి ఒక రోజు ముందు ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడింది. కానీ, హైకోర్టు దాని మీద స్టే ఇచ్చింది.

ఉప ఎన్నిక తరువాతే స్థానికం

42 శాతం కోటానే అసలు చిక్కుముడి

- 3న హైకోర్టులో జరుగనున్న విచారణ
- 7న తుది నిర్ణయం తీసుకునే అవకాశం
- తీర్పు వ్యతిరేకంగా వస్తే ఏం చేయాలి?
- తీవ్ర మల్లగుల్లాలు పడుతున్న సర్కారు
- అందుకే 'జూబ్లీహిల్స్' ఎన్నిక తర్వాతే నిర్ణయం
- త్వరగా తేల్చాలంటున్న ఎమ్మెల్యేలు, శ్రేణులు
- వెంటనే ఎన్నికలు జరపాలంటే ఏం చేయాలి?
- పార్టీ పరంగా 42 శాతం కోటా ఇవ్వాలన్న నేతలు
- ఎటూ తేల్చకోలేకపోతున్న ప్రభుత్వ పెద్దలు
- అటు భారీ ఉద్యమాలకు సిద్ధమవుతున్న బీసీ సంఘాలు

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 26: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు ముహూర్తం కుదరడం లేదు. ఈ ఎన్నికలు మరింత ఆలస్యమయ్యే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. నవంబర్ మూడున ఈ అంశంపై హైకోర్టులో విచారణ జరుగనుంచి ఆ తర్వాతే ఏడున దీనిపై నిర్ణయం తీసుకోవాలని తాజాగా జరిగిన కేబినెట్ భేటీలో నిర్ణయించారు. నవంబరు 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ ముగిసిపోతుంది. 14న ఓట్ల లెక్కింపు ఉంటుంది. తదనంతరమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనేదే ప్రభుత్వ ఆలోచన అని సమాచారం. పంచాయతీల ఎన్నికల ఆలస్యం కావడంతో 42 శాతం కోటా అమలవుతుందా! లేదా అనే ఉత్కంఠ బీసీలలో పెరుగుతోంది. అటు స్థానికంగానూ పల్లెలలో సమస్యలు పేరుకు పోతున్నాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంశం కూడా ఇంకా ఒక కొలిక్కి రాలేదు. ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు అంతగా ఫలించడం లేదు. అందుకే ప్రభుత్వం ఆచితూచి వ్యవహరిస్తోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని హామీ ఇచ్చినందున, దానిని నిలుపుకోవాలని తాపత్రయపడుతోంది. ప్రస్తుతం పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌లు, మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. రాష్ట్రంలోని 12,769 పంచాయతీలకు 2019 జనవరిలో ఎన్నికలు జరిగాయి. నిరుడు జనవరి 31న సర్పంచుల పదవీకాలం ముగిసింది. అలాగే, 539 జెడ్పీటీసీ, 5,817 ఎంపీటీసీలకు 2019 మే నెలలో ఎన్నికలు జరిగాయి. నిరుడు జూలై మూడున

..:: మిగతా 2లో

తిరుగుబాటు వీరుడు కొమురం భీమ్

- నిజాం నిరంకుశత్వానికి ఎదురు తిరిగాడు
- 20 యేండ్ల వయస్సులోనే వీరత్వం చూపాడు
- యువత ఆయన ఆదర్శాలను తెలుసుకోవాలి
- జీఎస్టీ సంస్కరణలు ప్రజలకు మేలు చేశాయి
- పండుగలు అమిత సంతోషాన్ని తీసుకొచ్చాయి
- దేశీయ వస్తువుల కొనుగోళ్లు భారీగా పెరిగాయి
- అన్నివర్గాలలో ఆనందం తాండవించింది
- 'ఆపరేషన్ సిందూర్' మనలో గర్వాన్ని నింపింది
- దేశీ జాతి శునకాలను ప్రజలు పెంచుకోవాలి



ప్రతిపక్షం నేషనల్ బ్యూరో

న్యూఢిల్లీ, అక్టోబర్ 26: నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరు సల్పిన తెలంగాణ పోరాట వీరుడు కుమురం భీమ్ అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కొనియాడారు. ఆదివారం నాడు 127వ 'మన్ కీ బాత్'లో మాట్లాడిన ప్రధాని, కుమురం భీమ్‌కు నివాళులు అర్పించారు. నిరంకుశ పాలనను ఎదిరించిన ధీరుడని ప్రశంసలు కురిపించారు. ఆపరేషన్ సిందూర్, నక్సలిజం నిర్మూలన కోసం తీసుకున్న చర్యల కారణంగా ఈ యేడాది పండుగలు మరింత ఉత్సాహంగా మారాయని పేర్కొన్నారు. జీఎస్టీ మార్పులు ఈ సారి పండుగలకు సంతోషాన్ని కలిగించాయని

..:: మిగతా 2లో

సల్మాన్ ఖాన్ పై 'ఉగ్రవాదం' కేసు

- నమోదు చేసిన పాకిస్తాన్ అధికారులు
- బలూచిస్తాన్ పై మాట్లాడినందుకు ఆగ్రహం
- సల్మాన్ వ్యాఖ్యలను స్వాగతించిన వేర్పాటువాద నేతలు



..:: 2లో



ఆత్మగౌరవం కోసం పోరాటం

- 'సమానత్వం, అధికారం మా విధానం
- సామాజిక తెలంగాణ సాధనే లక్ష్యం
- కాంగ్రెస్ ప్రజల ఆశలను వమ్ము చేసింది
- కేసీఆర్ అంటే నాకూ అమిత గౌరవమే
- నిజామాబాద్‌లో కవిత 'జనం బాట'

ప్రతిపక్షం ప్రతినిధి, నిజామాబాద్

అక్టోబర్ 26: 'అవకాశం, అధికారం, ఆత్మగౌరవం మా విధానం. ఇది సాధించాలంటే సామాజిక తెలంగాణ సాధన తప్పనిసరి' అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. నిజామాబాద్‌లో 'జనం బాట' కార్యక్రమం సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆమె, ప్రజల సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీ పెట్టడం పెద్ద విషయం కాదని, ప్రజల సమస్యలు పరిష్కారం కావడమే ముఖ్యమని పేర్కొన్నారు. అవసరమైతే పార్టీ పెడతామని అన్నారు. నిజామాబాద్‌లో తనను ఓడించింది ప్రజలు కాదని, ఎమ్మెల్యేలని చెప్పారు. తనను బయటకు పంపించి పార్టీ పెట్టించే అవసరం కేసీఆర్ కు లేదన్నారు. అలాంటిది ఉంటే ఆయనే ప్రజల

..:: మిగతా 2లో

జూబ్లీహిల్స్‌లో గెలుపు మాదే!

- రాష్ట్ర పరిస్థితులను హైకమాండ్ చూస్తోంది
- కొందరు ఎమ్మెల్యేలకు డీసీసీ పదవులు
- మంత్రుల వివాదాలు ముగిసిన అధ్యాయం
- అందరూ పార్టీ నియమావళిని పాటించాల్సిందే
- కేసీఆర్ ను ఉద్యమ నాయకుడిగా గౌరవిస్తాం
- మీడియాతో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



ప్రతిపక్షం నేషనల్ బ్యూరో

న్యూఢిల్లీ, అక్టోబర్ 26: జూబ్లీహిల్స్ లో గెలుపు తమదేనని, మంచి మెజారిటీతో గెలుస్తామని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. జూబ్లీహిల్స్ లో 46 వేల ఇండ్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. ఆదివారం ఆయన ఢిల్లీలో మీడియాతో చిట్ చాట్ చేశారు. రాష్ట్ర పరిస్థితులన్నింటిని హైకమాండ్ గమనిస్తున్నదని చెప్పారు. అందరం హైకమాండ్ రాడార్ లో ఉన్నామన్నారు. మంత్రుల పంచాయతీ ముగిసిన అధ్యాయమని పేర్కొన్నారు. ఎవరు ఎక్కడైనా కులాల గురించి, మతాల గురించి మాట్లాడటం ఆక్షేపణీయమనే అన్నారు. పోలీసులు రావడంతో మంత్రి సురేఖ కూతురు పానిక్ అయినట్లు చెప్పిందని, ఎంత ఎదిగితే అంత ఒదిగి ఉండాలని సూచించారు. గోడలకు చెవులు ఉంటాయని, జాగ్రత్తగా మాట్లాడాలని హితవు పలికారు. జీవన్ రెడ్డి, లక్ష్మణ్ మధ్య గురు శిష్యుల బంధం అన్నారు. కేటీఆర్, హరీశ్ రావు దీనిని ఎడ్వాంటేజీ గా

..:: మిగతా 2లో



71 మంది మావోయిస్టుల లొంగుబాటు

- కాంకేర్, నారాయణపూర్ పోలీసుల ఎదుట
- తమ ఆయుధాలు ప్రభుత్వానికి అప్పగింత
- 'ఆపరేషన్ కగార్' తరువాత పెరిగిన లొంగు బాట్లు
- తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్న మావోయిస్టు పార్టీ

ప్రతిపక్షం కరీంనగర్ బ్యూరో

అక్టోబర్ 26: మావోయిస్టు పార్టీకి మరో ఎదురు దెబ్బ తగిలింది. ఆదివారం మరో 71 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. వచ్చే యేడాది మార్చి నాటికి మావోయిస్టులు లేకుండా చేస్తామని కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో భారత భద్రతా బలగాలు తమ ఆపరేషన్లను కొనసాగిస్తున్నాయి. దీంతో కొన్ని రోజులుగా చాలా మంది మావోయిస్టులు లొంగిపోతున్నారు. తాజాగా లొంగిపోయినవారు కాంకేర్, నారాయణపూర్ జిల్లాలకు చెందినవారుగా తెలుస్తోంది. వీళ్లలో కేశ్‌కాల్ డివిజన్ కుమారి, కిస్కోడా ఏరియా కమిటీ మావోయిస్టులు కూడా ఉన్నట్లు బస్తర్ రేంజ్ పోలీసులు తెలిపారు. కాంకేర్ ప్రాంతం నుంచే 50 మావోయిస్టులు లొంగిపోగా, నారాయణ్‌పూర్ జిల్లాలో 21 మంది లొంగిపోయారు. అంటే, మొత్తంగా 71 మంది జనజీవన స్రవంతిలో కలిసిపోయారు. ఇందులో 13 మంది మహిళా నక్సలైట్లు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. వారంతా తమ ఆయుధాలను కూడా ప్రభుత్వానికి అప్పగించారు. ఆపరేషన్ కగార్ కొనసాగడం, పార్టీ సుప్రీం కమాండర్ నంబాల మృతి తర్వాత మావోయిస్టు పార్టీ రెండు గ్రూపులుగా చీలిపోయింది. ఇటీవల మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ, పొలిట్‌బ్యూరో మెంబర్ మల్లోజుల వేణుగోపాల్ లొంగిపోయిన సంగతి తెలిసిందే. సెంట్రల్ కమిటీ మెంబర్ ఆశన్న కూడా ఆయుధాలు వదిలేసి జనజీవన స్రవంతిలో కలిసిపోయారు. మరో వర్గం మాత్రం తమ ఆయుధాలు విడిచే ప్రసక్తి లేదని తేల్చిచెప్పాయి. తాజాగా మరో 71 మంది మావోయిస్టులు లొంగిపోవడంతో పార్టీకి మరో బిగ్ షాక్ ఇచ్చినట్లయ్యింది.

సింగరేణిలో ఆకాశ రామన్న ఉత్తరాలు

- వెంటనే స్పందిస్తున్న 'విజిలెన్స్' విభాగం
- విచారణ లేకుండానే ఇంక్రిమెంట్ల కోత
- మానసిక క్షోభ పడుతున్న ఉద్యోగులు
- భవిష్యత్తును దెబ్బకొడుతున్నారని ఆవేదన
- మానవీయంగా వ్యవహరించాలని వినతి

ప్రతిపక్షం కోల్‌బెల్ట్ ప్రతినిధి

మంచిర్యాల, కొత్తగూడెం, అక్టోబర్ 26: తెలంగాణలోని ఆరు జిల్లాలలో విస్తరించిన ఉన్న సింగరేణి సంస్థలో


..:: మిగతా 2లో



భారత్, ఆసియాన్ దేశాలదే 21వ శతాబ్దం

భారత్, ఆసియాన్ దేశాలదే 21వ శతాబ్దమని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. మలేసియా రాజధాని కౌలాలంపూర్ జరుగుతున్న ఆసియాన్ శిఖరాగ్ర సదస్సులో ఆదివారం ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రసంగించారు.

11



అవినీతి వ్యవస్థకు ప్రభుత్వ వైద్యురాలి బలి

మహారాష్ట్ర సతారా జిల్లాలో ప్రభుత్వ వైద్యురాలి బలవన్మరణం వ్యవస్థలు చేసిన హత్య అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు.

11



కరూర్ బాధితులను కలవనున్న విజయ్

టీవీకే పార్టీ అధినేత విజయ్ సోమవారం నాడు కరూర్ తొక్కిసలాట బాధిత కుటుంబాలను పరామర్శించనున్నారు. ఇందుకోసం మహాబలిపురంలో ఓ రిసార్టులో ఏర్పాట్లు చేశారు.

11



తలసేమియా చిన్నారులకు హెచ్ఐవీ పాజిటివ్

ఝార్ఖండ్ రాష్ట్రంలోని పశ్చిమ సింగ్‌భూమ్ జిల్లాలోని చైబాసా సదర్ ఆస్పత్రిలో రక్త మార్పిడి చేయించుకున్న పిల్లలకు హెచ్ఐవీ -పాజిటివ్‌గా తేలడం సంచలనంగా మారింది.

11